నీలగిరి నిత్యపద్యం
ఆటవెలది

మహినిరాముడొకడె మంచిబాలుడనగ
చెప్పుకొందురంత గొప్పగాను
సద్గుణముల రాశి సంపూర్ణ మూర్తిగా
సాటిలేరునిలన నేటి వరకు
మీ
విజయ్యప్రసాద్ నలువూసు
తెలుగు బోధకులు, కవి

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 127 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 4-8-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00





## పంద్రాగస్టున మరో
# కొత్త పథకం

**పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న చిన్నారుల కోసం సీఎం రేవంత్ నిర్ణయం**

- మంత్రి సీతక్క ప్రతిపాదనలకు ఓకే
- రూ.100 కోట్లు వెచ్చించాలని సర్కారు నిర్ణయం
- కొత్త స్కీమ్ కోసం పలు పేర్ల పరిశీలన
- నవంబరు 19 నాటికి వెయ్యి అంగన్‌వాడీల నిర్మాణం

హైదరాబాద్ ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): స్వాతంత్ర్య దినోత్సవమైన ఈనెల 15న ఒక కొత్త పథకాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈ స్కీమును ఏర్పాటు చేయబోతున్నారు. ఇందుకోసం రూ.100 కోట్లను మంజూరు చేయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ మేరకు మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క చేసిన ప్రతిపాదనలకు సీఎం ఓకే చెప్పారు. 2021లో నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే -మిగతా 2 లో



## రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోడీ భేటీ

- అనంతరం అమిత్ షా కూడా


న్యూఢిల్లీ
రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం సమావేశమయ్యారు. బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ అత్యంత అప్రజాస్వామికమని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తుండటంతో, మరోవైపు పెహల్గాం ఉగ్రవాద దాడి, ఆపరేషన్ సిందూర్ అంశాలపైనా, భారత్, పాక్ మధ్య ఘర్షణలు ఆపింది తానేనంటూ అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చేసిన ప్రకటనలపైనా, అలాగే సుంకాల పెంపు పైనా, మణిపూర్‌లో అనిశ్చితిపైనా, ఇతర ప్రజాసమస్యలపై మోడీ సర్కార్ తీరును నిలదీయడంతో పార్లమెంటులో ప్రతిష్టంభన నెలకొన్న సంగతి విదితమే. ఈ నేపథ్యంలో మోడీ రాష్ట్రపతితో సమావేశం కావడం చర్చనీయాంశమైంది.
-మిగతా 2 లో




## ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలి

- ఉప ఎన్నికల్లో మళ్లీ గులాబీ జెండా ఎగరాలి
- అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- కూట్లో రాయి తెయ్యలేని వాడు, ఎట్లో రాయి తీస్తా అని రేవంత్ మాట్లాడుతున్నాడు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

హైదరాబాద్
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మళ్లీ గులాబీ జెండా ఎగరాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టిన గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. బీఆర్ఎస్ పార్టీకి 50వేల మంది కార్యకర్తల సభ్యత్వం ఉన్న నియోజకవర్గం జూబ్లీహిల్స్ నియోజకవర్గమని.. ఉప ఎన్నికల్లో -మిగతా 2 లో



## వచ్చే ఏడాది మార్చికల్లా రష్యాలో హై స్పీడ్ రైల్ నెట్‌వర్క్

ప్రణాళికలు సిద్ధం చేయాలన్న పుతిన్

మాస్కో
: రష్యాలో వచ్చే ఏడాది మార్చికల్లా హై స్పీడ్ రైల్ నెట్‌వర్క్‌ను నిర్మించేందుకు రోడ్‌మ్యాప్‌ను అభివృద్ధి పరచాల్సిందిగా ఆ దేశ అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రష్యా ప్రభుత్వం, రష్యా రైల్వేస్‌తో కలిసి ఈ నెట్‌వర్క్ రూపకల్పనకు ఒక అభివృద్ధి నమూనాను రూపొందిస్తుందని అధ్యక్ష భవనం క్రెమ్లిన్ తెలిపింది.హై స్పీడ్ రైలు మార్గాలు వేసేందుకు గానూ ప్రతి ప్రాజెక్టును అమలు చేసేందుకు నిర్దిష్ట కాలపరిమితులు, ప్రామాణికాలు వుంటాయని పేర్కొంది. మాస్కో-సెయింట్ పీటర్స్‌బర్గ్ హై స్పీడ్ రైల్వే లైన్ కోసం తొలి దశ నిధులుగా జాతీయ సంపద నిధి నుండి కేటాయించిన 300 బిలియన్ల రూబుల్స్ (దాదాపు 370కోట్ల అమెరికన్ డాలర్లు)ను వినియోగించేందుకు గల ప్రణాళికల గురించి చెప్పాల్సిందిగా ప్రభుత్వాన్ని, ఎస్‌బర్ బ్యాంక్‌ను పుతిన్ ఆదేశించారు. దీనిపై నివేదిక అక్టోబరు ఒకటో తేదీ కల్లా రావాల్సివుంది. రష్యాలోనే తొలి -మిగతా 2 లో

## మన వాటాలో ఒక్క నీటి
# చుక్కనూ వదులుకోం

- కృష్ణ, గోదావరి జలాల వినియోగంలో గత పాలకుల వైఫల్యం
- 10 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి శంకుస్థాపన
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



ముదిగొండ ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): కృష్ణా, గోదావరి నదుల్లో ఉన్న తెలంగాణ వాటాలో ఒక్క నీటి చుక్కను కూడా వదులుకునే ప్రసక్తే లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలో డిప్యూటీ సీఎం భట్టి పర్యటించారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ లక్ష్మీతో కలిసి కమలాపురం గ్రామంలో రూ.10 కోట్లతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో 5.91 లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్ సామర్థ్యం ఉన్నాయని, మరో 10.75 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గిడ్డంగుల కోసం గిడ్డంగుల సంస్థ ద్వారా నిర్మాణానికి కృషి -మిగతా 2 లో



## నేటి నుంచి షూటింగులు బంద్ ?

- 30శాతం వేతనాన్ని పెంచితేనే హాజరుకావాలి
- తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కీలక నిర్ణయం

హైదరాబాద్
నేటి (సోమవారం) నుంచి 30శాతం వేతనాన్ని పెంచిన నిర్మాతల చిత్రాల షూటింగ్‌లకు మాత్రమే హాజరు కావాలని లేనిపక్షంలో షూటింగ్‌లకు హాజరు కావద్దని పరిశ్రమలోని 24 క్రాఫ్ట్స్‌కి సంబంధించి కార్మిక సంఘాల నాయకులకు తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (టీఎఫ్ఐఈఎఫ్) సూచించింది. కార్మికుల వేతనాల పెంపు విషయమై గత కొన్ని నెలలుగా కార్మిక సంఘాలకు, నిర్మాతలకు మధ్య చర్చలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఫెడరేషన్ ఆదివారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించింది. ఈ మేరకు సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలపై -మిగతా 2 లో



## సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- మతం పేరుతో రాజకీయం ఎల్లకాలం చెల్లదు
- బీఆర్ఎస్‌లో నాలుగు ముక్కలాట
- ఆర్థిక నిర్బంధం ఉన్నా.. పథకాలు అమలు చేస్తున్నాం
- ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేశ్ కుమార్‌గౌడ్
- ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులతో సమావేశం

నిజామాబాద్ ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, మతం పేరుతో రాజకీయాలు ఎల్లకాలం చెల్లవని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. దేవుడు, గుళ్లు మతం వేరని.. రాజకీయాలు వేరని.. మత రాజకీయాలు భవిష్యత్తు తరాలకు తీవ్ర నష్టం చేకూర్చుతాయని తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల, నాయకుల సమావేశం నిర్వహించారు. పార్టీ పరిస్థితి, పథకాల అమలు తీరుతెన్నులు, -మిగతా 2 లో

## అవయవ దానాల్లో తెలంగాణ టాప్

కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడి
'జీవన్‌దాన్'కు అవార్డు ప్రదానం




హైదరాబాద్, అవయవ దానాల్లో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. నిరుడు దేశవ్యాప్తంగా ప్రతి 10లక్షల మంది జనాభాకు సగటున 0.8, తెలంగాణలో 4.88 అవయవ దానాలు జరిగాయని కేంద్ర ఆరోగ్య శాఖ -మిగతా 2 లో

## నేడు రాష్ట్ర క్యాబినెట్



**కొత్త రేషన్ కార్డుల జారీ, యూరియా కొరత తదితరాంశాలపై చర్చించే అవకాశ**

హైదరాబాద్ ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రాష్ట్ర మంత్రివర్గం నేడు భేటీ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మధ్యాహ్నం రెండు గంటలకు హైదరాబాద్‌లోని సచివాలయంలో క్యాబినెట్ సమావేశం జరగనుంది. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్టు సారాంశాన్ని త్రిసభ్య -మిగతా 2 లో

## లిల్లీపుట్ నాయకుడు నాపై విమర్శలు చేస్తున్నాడు

- సొంత పార్టీ నేతలపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర అసంతృప్తి
- 'లిల్లిపుట్' అంటూ జగదీశ్‌రెడ్డిపై ఫైర్
- తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఎవరూ ఖండించ లేదంటూ ఆగ్రహం
- విలేకర్ల సమావేశంలో తీవ్ర స్థాయిలో విమర్శలు
- నేటి నుంచి ఇందిరాపార్కు వద్ద దీక్ష



హైదరాబాద్ ఆగస్టు 3 (నీలగిరిఎక్స్‌ప్రెస్): ఒకవైపు ఆవేదన.. మరోవైపు అసంతృప్తి వెరసి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర మనో వేదనకు గురవుతున్నారు. సొంత పార్టీ నేతలు తన పట్ల అనుసరిస్తున్న ధోరణిపై ఆమె అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే తన పట్ల, తన ఉద్యమాల పట్ల చేసిన వ్యాఖ్యలపై కవిత -మిగతా 2 లో

# పంద్రాగస్టున మరో కొత్త పథకం

(మొదటి తరువాయి)

(ఎన్‌హెచ్‌ఎఫ్‌ఎస్-5) ప్రాతిపదికన ఈ పథకాన్ని రూపొందించినట్టు అధికారులు తెలిపారు. కరోనా సమయంలో రాష్ట్రంలోని చిన్నారుల్లో అత్యధిక మంది పౌష్టికాహార లోపంతో బాధపడ్డారని ఆ సర్వే తేల్చి చెప్పింది. ఈ క్రమంలో రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీల పనితీరుపై ఎప్పటికప్పుడు సమీక్షలు, తనిఖీలు నిర్వహించటంతోపాటు రోజువారీ పిల్లల హాజరు శాతాన్ని పరిశీలించటం తదితర కార్యక్రమాలను చేపట్టారు. ఆయా కేంద్రాలకు రాని పిల్లల గురించి వాకబు చేసి, వారి తల్లిదండ్రులకు పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించి చెప్పటం ద్వారా తిరిగి చిన్నారులను అంగన్‌వాడీలకు రప్పించారు. వీటితోపాటు ఆ కేంద్రాల గోడలపై రంగురంగుల పెయింటింగ్స్ వేయించటం ద్వారా పిల్లలను ఆకర్షించారు. ఫలితంగా పరిస్థితి కొంత అదుపులోకి వచ్చింది, కానీ పూర్తి స్థాయిలో ఆ సమస్యకు పరిష్కారం దొరకలేదు. ఈ నేపథ్యంలో ఎన్‌హెచ్‌ఎఫ్‌ఎస్‌లోని డేటా ఆధారంగా కొత్త పథకానికి రూపకల్పన చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని కొంత మంది పిల్లల్లో (ఐదేండ్లలోపు) ఎదుగుదల ఆగిపోవటం, వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు లేకపోవటం, ఎనీమియా (రక్త హీనత)తో బాధపడుతుండటం తదితర లక్షణాలు, రుగ్మతలను గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అంగన్‌వాడీల్లో అందించే ఆహార పదార్థాలకుతోడు మరిన్ని పోషక విలువలు ఉండే పౌష్టికాహారాన్ని అందించనున్నారు. ఇప్పటిదాకా అంగన్‌వాడీల్లో మధ్యాహ్న భోజనం మాత్రమే అందించే వెసులుబాటు ఉంది. ఇప్పుడు ఉదయం పూట బలవర్ధకమైన టిఫిన్ కూడా అందించాలని నిర్ణయించారు. బొంబాయి రవ్వతో చేసిన ఉప్మా, ఎగ్ బిర్యానీ తదితర వంటకాలను కొత్త మోనూలో చేర్చనున్నారు. ఏడు నెలల నుంచి మూడేండ్లలోపు పిల్లలకు నెలకు 16 గుడ్లు, మూడు నుంచి ఆరేండ్ల లోపు పిల్లలకు నెలకు 30 గుడ్లు, కౌమారదశలోని అమ్మాయిలకు తృణ ధాన్యాలు, పల్లీలతో చేసిన చిక్కీలను రోజుకొకటి చొప్పున నెలకు 30 చిక్కీలను అందించనున్నారు. మూడేండ్లలోపు చిన్నారులు అంగన్‌వాడీలకు వచ్చే పరిస్థితి ఉండదు. కాబట్టి వారికి నేరుగా ఆయా ఆహార పదార్థాలను ఇంటికే పంపేందుకు చర్యలు చేపట్టనున్నారు.

కాగా ఈ కొత్త పథకానికి పోషణ తెలంగాణ, పౌష్టిక తెలంగాణ, పుష్టి తెలంగాణ తదితర పేర్లు పరిశీలనలో ఉన్నట్టు ఉన్నతాధికార వర్గాలు తెలిపాయి. వీటిలో ఏదో ఒక పేరును త్వరలోనే ఖరారు చేయనున్నారు. దేశంలో సమీకృత మాతా శిశు అభివృద్ధి (ఐసీడీఎస్) పథకాలను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారనీ అధికారవర్గాలు తెలిపాయి. అందువల్ల ఆమె జయంతి రోజైన నవంబరు 19 నాటికి రాష్ట్రంలో వెయ్యి అంగన్‌వాడీలను కొత్తగా నిర్మించి, ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 35,781 అంగన్‌వాడీ సెంటర్లు ఉండగా, వీటిలో 11,845 సొంత భవనాల్లోనూ, 12,298 అద్దె బిల్డింగుల్లోనూ, మరో 11,638 ఎలాంటి అద్దె లేని భవనాల్లోనూ కొనసాగుతున్నాయి.

ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-5 సర్వే ప్రకారం రాష్ట్రంలో పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న పిల్లల పరిస్థితి

1) ఎదుగుదల సరిగా లేని పిల్లలు (ఐదేండ్ల లోపు)- 33.1 శాతం

2) బలహీనంగా ఉన్న పిల్లలు (ఐదేండ్ల లోపు)- 21.7 శాతం

3) వయస్సుకు తగ్గ ఎత్తు లేకపోవటం (ఐదేండ్ల లోపు)-31.8 శాతం

4) ఎనీమియాతో బాధపడుతున్న వారు (ఆర్నెల్ల నుంచి 59 నెలల వరకు)-70 శాతం

5) ఎనీమియాతో బాధపడుతున్న మహిళలు (15 నుంచి 49 ఏండ్లు)-57.6 శాతం

6) ఎనీమియాతో బాధపడుతున్న కౌమారదశలోని బాలికలు (15 నుంచి 19 ఏండ్లు)-64.7 శాతం

7) శిశువు పుట్టగానే ముర్రుపాలు పట్టగలుగుతున్న బాలింతలు -37.1 శాతం

8) అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఆర్నెల్ల పిల్లల వరకు పాలివ్వగలుగుతున్న తల్లులు -68.2 శాతం

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలి

(మొదటి తరువాయి)

మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలువాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. అధికారంలోకి వచ్చాక బస్తీల్లో ఉండే పేదల ఇండ్లు కూల్చుతున్నదని మండిపడ్డారు.సీఎం రేవంత్ కొడంగల్ నియోజకవర్గంలో ఎఫ్‌టీఎల్‌లో ఇల్లు కట్టుకున్నాడని.. హైదరాబాద్‌లో రేవంత్, ఆయన సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లోనే ఉందని.. ఇలా చెప్పుకుంటే పోతే కాంగ్రెస్ నేతల ఇండ్లన్నీ బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లోనే ఉన్నాయన్నారు. కూట్లో రాయి తెయ్యలేని వాడు, ఎట్లో రాయి తీస్తా అని రేవంత్ మాట్లాడుతున్నాడని విమర్శించారు. మాగంటి గోపీనాథ్ చేసిన సేవలకు నివాళిగా, మరొక్కసారి జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగురవేద్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు. 20 నెలల కాంగ్రెస్ అసమర్థ, అవినీతి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల ముందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే వంటి నేతలంతా వచ్చి తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇప్పుడు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మోసగాళ్లకు, మోసగాళ్ల పార్టీ అయిన కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు గట్టి బుద్ధి చెప్పాలని, రానున్న ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. 20 నెలల కాంగ్రెస్ మోసాన్ని చూసిన తర్వాత కూడా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే, అన్ని సంక్షేమ పథకాలు ఆగిపోతాయన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ గెలిచిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయని.. మళ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేసినా, ఉన్న పథకాలన్నీ పోతాయన్నారు. కాంగ్రెస్ మోసానికి తెలంగాణ ప్రజలు అంగీకరించారని కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి భావిస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీల ఏకైక ఎజెండా తెలంగాణ రాష్ట్ర సమితిని ఓడించడమేనన్నారు. అందుకే ఈ రెండు పార్టీలు కలిసి తెలంగాణలో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారన్నారు. జూబ్లీ హిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులకు తాను ఒక్కటే చెబుతున్నానని.. గెలుస్తామన్న ధీమాతో నిర్లక్ష్యం వద్దని.. గెలుస్తామని ఇంట్లో ఉండకుండా ప్రతి ఒక్కరూ ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినా మాగంటి గోపినాథ్ బీఆర్ఎస్ పార్టీని వీడలేదని.. ఉపఎన్నిక గెలిచి మాగంటి గోపీనాథ్ అంకితమివ్వాలన్నారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

(మొదటి తరువాయి)

లోపాలు తదితర అంశాలపై కార్యకర్తలతో, నాయకులతో మాట్లాడారు. వారి నుంచి వచ్చిన సూచనలు నోట్ చేసుకున్నారు. అనంతరం పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలో రెండు మోడల్స్ నడుస్తున్నాయని చెప్పారు. సామాజిక న్యాయం, హక్కులు కల్పిస్తూ బాపు, పెరియర్ చూపిన బాటతో తెలంగాణ ప్రభుత్వ మోడల్ నడుస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. రెండోది బీహార్ మోడల్ అని, మనిషిని మనిషిగా గుర్తించకుండా బుల్డోజర్ సంస్కృతి నడుస్తుందని.. ఏది కావాలో ప్రజలు ఆలోచించుకోవాలని సూచించారు. గల్ఫ్‌కు వలస వెళ్లి అక్కడ మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం.. దేశంలో ఎక్కడా అమలు జరగడం లేదని తెలిపారు. బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. 2014 నుంచి బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంటున్నా.. మళ్లీ ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ దేవుడు, మతం పేరుతోనే ఓట్లు అడుగుతున్నారని ఆరోపించారు. అవసరానికి దేవుళ్లను వాడుకోవడం కాదని.. సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెంచి అభివృద్ధి చేసే సత్తా ఉండాలని సూచించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో చేసిన తీర్మానానికి మొదట బీజేపీ ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారని, కానీ బయటకు రాగానే ప్లేటు ఫిరాయించినట్టు తెలిపారు. అందులో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తున్న బూచీ చూపెట్టి పేచీ చేస్తున్నారని.. బీజేపీ అధికారంలో ఉన్న గుజరాత్, మధ్యప్రదేశ్‌లో పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో సైతం ముస్లింలకు ఇదే విధంగా రిజర్వేషన్లు కొనసాగుతున్నట్టు చెప్పారు. తెలంగాణలో భౌగోళికంగా, సామాజికంగా చైతన్యవంతమైన ప్రజలు ఉన్నారని, ఇక్కడ బీజేపీ అధికారంలోకి రాబోదని అన్నారు. బీసీ రిజర్వేషన్‌లపై తాడోపేడో తేల్చుకునేందుకు 5వ తేదీన చలో ఢిల్లీ నిర్వహిస్తున్నారని, ట్రైన్‌లో కార్యకర్తలతో సహా తాము కూడా వెళ్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్‌లో ప్రస్తుతం నాలుగు ముక్కలాట నడుస్తుందని కేటీఆర్, కవిత ఆస్తి తగాదాలతో కేసీఆర్ ఫాం హౌస్‌కు పరిమితం అయ్యారని.. అదును కోసం హరీశ్‌రావు ఎదురుచూస్తున్నట్టు ఆరోపించారు. 2016లో అపెక్స్ సమావేశంలో కేసీఆర్ చెప్పడంతోనే బనకచర్ల పురుడుపోసుకుందని అన్నారు. ఆ జీవోను కాంగ్రెస్ అడ్డుకొని ఆపితే.. తమ మీదనే బట్ట కాల్చి పడేసినంత పని చేస్తున్నారని విమర్శించారు. చెప్పనిది చెప్పినట్టు.. ఉన్నది లేనట్టు మార్ఫింగ్ చేస్తూ సోషల్ మీడియాలో తమపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కార్యకర్తలకు పట్టం కట్టే సమయం ఆసన్నమైందని.. కష్టపడ్డ వారికి అవకాశాలు వస్తాయని ఓపికగా ఉండాలని సూచించారు. అనంతరం బాధిత గల్ఫ్ కుటుంబీకులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఎంపీ సురేశ్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, తోట లక్ష్మీకాంత్‌రావు, మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లిల్లీపుట్ నాయకుడు నాపై విమర్శలు చేస్తున్నాడు

(మొదటి తరువాయి)

తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నల్లగొండ జిల్లాలో పార్టీ ఓటమికి కారణమైన లిల్లిపుట్ నాయకుడు నా గురించి మాట్లాడుతారా? కేసీఆర్ లేకుంటే ఆ లిల్లిపుట్ ఎవరు?' అంటూ ఆయన్ను దుయ్యబట్టారు. ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె ఈ కామెంట్లు చేశారు. ఇటీవల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలెవ్వరూ ఖండించకపోవటంతో కవిత తీవ్ర భావోద్వేగానికి గురయ్యారనీ, ఇప్పటికే ఆ విషయం గురించి పదేపదే ఆలోచిస్తున్నారని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. 'రక్త సంబంధం కంటే రాజకీయ సంబంధమే వారికి ముఖ్యమా? మల్లన్న చేసిన వ్యాఖ్యల గురించి నన్ను నేరుగా పరామర్శించేందుకు రాలేదు, అయినా ఫరవాలేదు, కనీసం ఫోన్‌లోనైనా పరామర్శించాలి కదా..?' అంటూ ఆమె కంటతడిపెట్టినట్టు తెలిసింది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యల వెనుక బీఆర్ఎస్‌లోని పెద్ద తలకాయలు, పొడుగు నేతల హస్తముందంటూ ఆమె ఒక మాజీ మంత్రిని ఉద్దేశించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరెవరు మల్లన్నను కలిశారో, ఆయనతో ఏం చెప్పారో, ఎలాంటి వ్యాఖ్యలు చేయించారోననే విషయాలన్నీ తనకు తెలుసునని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ%€% తన తండ్రి కేసీఆర్‌కు తాను రాసిన లేఖను లీకు చేసిందెవరో చెప్పాలని పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ తనకు తెలుసుగానీ, గత ఆర్నెల్ల నుంచి ఆయనతో మాట్లాడలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి సోమవారం నుంచి ఇందిరాపార్కు వద్ద తాను చేపట్టబోయే దీక్షకు రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తోందని కవిత వాపోయారు. 'దీక్షకు అనుమతినిస్తే సరే లేదంటే ఇంటి నుంచే దీక్ష చేపడతా' అని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ వైఖరి 'దొంగే, దొంగా దొంగా అని అరిచినట్టుగా ఉంది అని ఎద్దేవా చేశారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోవాలని డిమాండ్ చేశారు. సోమవారం నుంచి మూడు రోజులపాటు (72 గంటలు) ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు ఆమె తెలిపారు.

## రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోడీ భేటీ

(మొదటి తరువాయి)

అయితే రాష్ట్రపతితో ప్రధాని భేటీకి సంబంధించిన వివరాలు తెలియాల్సివుంది. ప్రదానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమయ్యారని రాష్ట్రపతి భవన్ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది. ఈ మేరకు రెండు చిత్రాలను కూడా జత చేసింది.

అమిత్ షా భేటీ కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ఆదివారం సమావేశం అయ్యారు. ప్రధాని మోడీ సమావేశమైన కొద్ది సేపటి తర్వాత అమిత్ షా రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి ముర్ముతో భేటీ అయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఒకరి తర్వాత వెంటవెంటనే రాష్ట్రపతిని కలవడానికి కారణాలేమిటనేది తెలియరాలేదు. రాష్ట్రపతితో వీరిద్దరి సమావేశాల వివరాలను రాష్ట్రపతి భవన్ కార్యాలయమే పేర్కొనడం విశేషం. 'కేంద్ర గృహ వ్యవహారాలు, సహకార శాఖల మంత్రి అమిత్ షా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో రాష్ట్రపతి భవన్‌లో సమావేశమయ్యారు' అని మాత్రమే రాష్ట్రపతి భవన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొంది. అయితే పెహల్గాం ఉగ్రవాది దాడి, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన వంటి అంశాలు వీరి భేటీకి కారణాలుగా కనిపిస్తున్నాయని విశ్లేషకులు తెలిపారు.

## మన వాటాలో ఒక్క నీటి చుక్కనూ వదులుకోం

(మొదటి తరువాయి)

చేస్తున్నామని తెలిపారు. సకాలంలో సాగు నీటి సరఫరా, రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక కార్యక్రమాలు అమలు చేయడం వల్ల దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి మన రైతులు సాధించారన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం వల్ల నాగార్జునసాగర్ నిండదని, దీని వల్ల ఖమ్మం జిల్లా రైతాంగం నష్టపోతుందన్నారు. కృష్ణానదిపై జూరాల, కల్వకుర్తి, బీమా, నెట్టంపాడు, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తి చేశాయని తెలిపారు. ప్రతి రోజూ 13 టీఎంసీల నీరు శ్రీశైలం ప్రాజెక్ట్ పై భాగం నుంచి రాయలసీమకు లిఫ్ట్ చేసేలా వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా చేస్తుందని, ఈ దోపిడీ ఇలాగే కొనసాగితే 30 రోజుల్లో శ్రీశైలం ఖాళీ అవుతుందని అన్నారు. రాజకీయ విమర్శలకు తావు లేకుండా బనకచర్ల ప్రాజెక్టును అందరం వ్యతిరేకించాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి బయటకు రాకుండా ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సమర్థవంతంగా వాదనలు వినిపించడం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేక్ పడిందని చెప్పారు. కమలాపురం గ్రామంలో చేపట్టిన గోదాముల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పెద్దమండవ గ్రామ ఎస్సీ కాలనీలో రూ 58.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ హస్తకళల చైర్మెన్ నాయుడు సత్యనారాయణ, డీసీసీబీ చైర్మెన్ దొండపాటి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అబ్దుల్ ఆలీమ్, ముదిగొండ సొసైటీ చైర్మెన్ తుపాకుల యలగొండ స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఏడాది మార్చికల్లా రష్యాలో హై స్పీడ్ రైల్ నెట్‌వర్క్

(మొదటి తరువాయి)

హైస్పీడ్ రైల్‌రోడ్ మార్గం మాస్కో-సెయింట్ పీటర్స్‌బర్గ్ రూట్ కానుంది. ప్రత్యేకంగా విద్యుద్దీకరించిన డబుల్ ట్రాక్ లైన్ ఇది. దీనిపై గంటకు 200 నుండి 400 కిలోమీటర్ల వేగంతో రైళ్ళు ప్రయాణించగలవు.

## నేటి నుంచి షూటింగులు బంద్ ?

(మొదటి తరువాయి)

ఓ ప్రకటన విడుదల చేసింది.ఈ కీలక నిర్ణయాల్లో భాగంగా వేతనాల పెంపు విషయంలో కో-ఆర్డినేషన్ కమిటీ చైర్మెన్‌లుగా సయ్యాద్ హుమయన్, వీరశంకర్‌ను నియమించారు. వీరు నేటి (సోమవారం) నుంచి 30 శాతం వేతనాలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పెంచిన వేతనాలు ఇస్తామని ప్రొడ్యూసర్ నుంచి సంబంధిత కన్ఫర్మేషన్ లెటర్ ఇచ్చిన వారికి మాత్రమే, సంబంధిత లెటర్ ఫెడరేషన్ ద్వారా యూనియన్‌లకు తెలియజేసిన తరువాత మాత్రమే కార్మికులు విధులకు వెళ్ళాలని నిర్ణయించారు. అప్పటివరకు తెలుగు ఫిల్మ్ ఇండిస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్‌కు సంబంధించిన యూనియన్ లేదా అసోసియేషన్ సభ్యులెవరూ సినిమాలకు, వెబ్‌సిరీస్‌ల షూటింగ్‌లకు, ఫెడరేషన్ నుంచి అనుమతి లేనిదే ఎటువంటి విధులకూ హాజరు కాకూడదని నిర్ణయించారు. అలాగే ఈ నియమాలు తెలుగు సినిమా ఎక్కడ జరిగినా వర్తిస్తుందని, ఇతర భాషా చిత్రాలకు కూడా వర్తిస్తుందని ఫెడరేషన్ పేర్కొంది.గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం ఫిల్మ్ ఫెడరేషన్ డిమాండ్ చేయగా, కేవలం 5 శాతం వేతనాన్ని మాత్రమే పెంచి ఇస్తామని నిర్మాతలు అనడంతో ఫెడరేషన్ పైనిర్ణయాలు తీసుకుందని అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి అమ్మిరాజు కానుమిల్లి తెలిపారు.

అల్లరి నరేష్ సినిమా ఓపెనింగ్ వాయిదా

ఫెడరేషన్ తీసుకున్న తాజా నిర్ణయంతో నేడు (సోమవారం) ఉదయం ప్రారంభం కావాల్సిన హీరో అల్లరి నరేష్ సినిమా ఓపెనింగ్ వాయిదా పడింది.

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఎమర్జెన్సీ మీటింగ్

ఫెడరేషన్ తీసుకున్న నిర్ణయంపై చర్చించేందు కు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎమర్జెన్సీ మీటింగ్‌కి పిలుపునిచ్చింది. నేడు (సోమవారం) ఉదయం 11 గంటలకు ఫిల్మ్‌నగర్‌లోని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫీస్‌కి నిర్మాతలందరూ రావాలని తెలిపింది. ఈ మేరకు ఎమర్జెన్సీ మీటింగ్ పై ఓ ప్రకటనను విడుదల చేసింది.

## అవయవ దానాల్లో తెలంగాణ టాప్

(మొదటి తరువాయి)

వెల్లడించింది. దీంతో తెలంగాణకు నేషనల్ ఆర్గాన్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆర్గనైజేషన్ (ఎన్‌వోటీటీవో) అవార్డు ప్రకటించింది. శనివారం ఢిల్లీలో జరిగిన జాతీయ అవయవదాన దినోత్సవాల్లో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా 'జీవన్‌దాన్' ప్రతినిధులకు అవార్డు ప్రదానం చేశారు. కాగా, అవయవ దానాల్లో తెలంగాణకు అవార్డు రావడంపై మంత్రి రాజనర్సింహ హర్షం వ్యక్తంచేశారు.

## నేడు రాష్ట్ర క్యాబినెట్

(మొదటి తరువాయి)

కమిటీ ప్రభుత్వం ముందు ఉంచనుంది. దానిపై చర్చించేందుకే మంత్రివర్గం ప్రత్యేకంగా సమావేశమవుతోంది. దీంతోపాటు స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై కేంద్రంపై పోరు, కొత్త రేషన్ కార్డుల జారీ, యూరియా కొరత తదితరాంశాలపై చర్చించే అవకాశముంది. అయితే కాళేశ్వరమే ప్రధాన ఎజెండా అని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## 2025 ఆగస్టు 4, సోమవారం




మాసం - పక్షం
శ్రావణ మాసం (అమాంత)
శుక్లపక్షం
తిథి
దశమి తిథి - రా. 10:06 వరకు
ఏకాదశి తిథి - ఆ తరువాత ప్రారంభమవుతుంది
నక్షత్రం
ముల నక్షత్రం -రా. 12:44 వరకు
పూర్వాషాఢ నక్షత్రం - ఆ తరువాత ప్రారంభమవుతుంది
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:26 - 5:13
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 - 12:52
అమృతకాలం: రా. 1:11 - 2:54
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 7:39 - 9:15
యమగండం: 10:52 - 12:28
గులికకాలం: 2:04- 3:40
దుర్ముహూర్తం: ఉ. 12:16- 1:08, సా. 3:28 - 4:20
వర్జ్యం: రా. 1:11 - 2:54

## పోచమ్మ,మహంకాళీ బోనాల ఉత్సవాలలో పాల్గొన్న సత్తు వెంకటరమణారెడ్డి.



**ఇబ్రహింపట్నం ఆగస్టు 03( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
తులేకలాన్ ( పెద్దతుండ్ల ) గ్రామంలో పోచమ్మ , మహంకాళీ బోనాలను ఘనంగా నిర్వహించారు .గ్రామాల్లో ప్రతీ ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయల్దేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య బోనాలు, తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్నారు బోనాల నైవేద్యాన్ని సమర్పించారు. ఈ బోనాల ఉత్సవాలలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతోషాలతో వర్థిల్లేలా చూడాలని పోచమ్మ , మహంకాళీ దేవతలను వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు , మాజీ సర్పంచ్ కొంగర బీరప్ప , సింగిల్ విండో వైస్ చైర్మన్ సామ రవీందర్ రెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షుడు గుజ్జ యాదగిరి , పెద్ద కుర్మ అచ్చన మల్లేశ్ , సెల్వోజీ కోడూరి అంజయ్య , బిఆర్ఎస్ నాయకులు కలకొండ వీరయ్య , యెర్నాగి జగన్ యాదవ్ ,మక్కపల్లి నర్సింహ్మ ,సుర్వి జనార్దన్ గౌడ్,బత్తుల జంగయ్య,బోడ సత్యం,కురుమ యాదవ సంఘం నాయకులు బండ అంజయ్య ,అచ్చన కృష్ణ ,కలకొండ బాష ,అచ్చన శ్రీనివాస్ ,కోడూరి వీరేష్ ,యెర్నాగి రాజుయాదవ్ ,కొంగర రమేశ్ ,అచ్చన జంగయ్య,కోడూరి శంకర్,కోడూరి శ్రీశైలం,కోడూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా పల్నాటి యాదయ్య ఐదవసారి ఏకగ్రీవం



**మహేశ్వరం, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రంగారెడ్డి జిల్లా 17వ మహాసభ శనివారం మొయినాబాద్‌లోని అంజనీ దేవి గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన పల్నాటి యాదయ్యను ఐదవసారి జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇదే సభలో పాలమాకుల జంగయ్య ముచ్చటగా మూడోసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యాడు.పల్నాటి యాదయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, తనకు మద్దతుగా నిలిచిన పుస్తకాల నర్సింగ్ రావు, యాదయ్య, పి. పార్వతాల, ఇతర కార్యవర్గ సభ్యులు, కౌన్సిలింగ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశాడు. పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నాడు.సభలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, జిల్లా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి, ప్రజా పోరాటాలకు ఈ మహాసభ దిశానిర్దేశం చేస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

## ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేసిన కాలనీవాసులు



**హైదరాబాద్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించాడు. ఆలయ అర్చకుల మధ్య అమ్మవారికి అర్చనలు చేసి ఆశీస్సులు పొందాడు. పూజల అనంతరం నియోజకవర్గంలోని వివిధ కాలనీల ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఎచ్ఏఎల్ కార్తికేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎండమూరి ఎం గ్రీనరీ వెల్ఫేర్ అసోసియేషన్, నిజాంపేట్, దేవభూమి నగర్, సూరారం అరవై గజాలు, షిరిడిహిల్స్ కాలనీవాసులు గత కొన్ని సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించిన శ్రీశైలం, త్వరితగతిన పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో చర్చలు జరుపుతానని హామీ ఇచ్చాడు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజల సేవే తన ధ్యేయమని పేర్కొన్నాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రజా సంక్షేమం దిశగా సాగుతోందని అభిప్రాయపడ్డాడు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిట్టల కులస్తుల స్మశాన వాటికలో కార్పొరేటర్ పర్యటన



**ఫతేనగర్,ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పిట్టల కులస్తుల స్మశాన వాటిక అభివృద్ధి పనుల పరిశీలన కోసం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జిహెచ్ఎంసి అసిస్టెంట్ ఇంజనీర్ రాధాకృష్ణతో కలిసి పర్యటించాడు. గతంలో 95 లక్షల నిధులతో ప్రారంభించిన పనుల పురోగతిని పిట్టల కులస్తుల పెద్దల సమక్షంలో పరిశీలించారు. స్మశాన వాటికలో బర్నింగ్ ప్లాట్‌ఫాం, వెయిటింగ్ హాల్, వాష్‌రూమ్స్ వంటి మౌలిక సదుపాయాలను అవసరాలకు అనుగుణంగా ఎక్కడ నిర్మించాలన్న అంశంపై స్థానికులతో సమాలోచనలు జరిపారు. వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, మిగతా అవసరమైన సౌకర్యాలను పూర్తి చేయాలని ఏఈ రాధాకృష్ణకు సూచించారు.ఈ కార్యక్రమంలో పిట్టల సంఘం రాష్ట్ర నాయకులు గోపి, జైపాల్, జయమ్మ, బబ్లు, అబీలాష్, అంజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్య శ్రావణమాస వనభోజనాలు.





**ఎలిగేడు, ఆగస్టు 3(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండల కేంద్రంలోని రాకలదేవ్ పల్లె(రాముల పల్లె)నాగలింగేశ్వర దేవాలయం ఆవరణలో ఆదివారం సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం వాసవి మాతకు ప్రత్యేక పూజ చేసిశ్రావణమాసపు వనభోజనాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్ కాసాల సంజీవరెడ్డిసుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఏ ఈ వంగల వెంకటనారాయణ ఆర్యవైశ్య సంఘం నాయకులు కుటుంబ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## దుర్గాదేవికి సారెను సమర్పించిన ఆర్యవైశ్య మహిళలు

**దుర్గి.ఆగస్టు 3(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల కేంద్రమైన దుర్గిలోఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరి, దుర్గా దేవిలకు ఆర్య వైశ్య మహిళలు సారెను సమర్పించారు.శ్రావణ మాసంను పురస్కరించు కొని ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రో చ్చారణద్వారా భక్తుల జీవితాలలో వెలుగులు నింపాలని వేడుకున్నారు.సిరి సంపదలతో వర్ధిల్లాలి, ఆరోగ్యవంతమైన జీవితంను ప్రసాదించాలని మ్రొక్కుకున్నారు.తల్లి దీవెనలు కలకాలం ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ఆర్య వైశ్య మహిళలు పాల్గొన్నారు.

## గోమాతకు ప్రత్యేక పూజలు

### గోభక్తులకు అన్నప్రసాద వితరణ




**షాద్ నగర్, ఆగస్ట్ 3(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
షాద్ నగర్ పట్టణంలోని చటాన్‌పల్లి రైల్వే గేట్ సమీపంలో ఉన్న సురభి నిలయం గోశాలలో ఆదివారం గోమాతకు ప్రత్యేక పూజలు, గోభక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ మల్చలం మురళి తన కుమారుడు మణిదీప్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించారు.ఈ సందర్భంగా గోమాతకు ఆహారాన్ని అందించడం, గోభక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం ద్వారా భారతీయ సంస్కృతిలో గల గోమాత మహిమను, సనాతన ధర్మంలో ఉన్న విలువలను ప్రజల మధ్య చాటిచెప్పే ప్రయత్నం చేశారు.కార్యక్రమంలో షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు కోరమోని హరి భూషణ్ పటేల్ మాట్లాడుతూ, “ప్రతి శుభకార్యం గోమాత పూజతో ప్రారంభమవాలి. పాశ్చాత్య ప్రభావాన్ని త్రికరణ శుద్ధితో విస్మరించి, కేక్ కట్ వంటి సంప్రదాయ విరుద్ధ ఆచారాలకు బదులుగా తల్లిదండ్రులు, గురువులు, గోమాతను పూజించే ఆచారాలు యువతలో పెంపొందించాల్సిన సమయం ఆసన్నమైంది” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్ తరాలకు ధార్మిక దిశానిర్దేశం ఏర్పడాలని, గోమాత రక్షణ, దేవాలయాల అభివృద్ధి, భూమాత గౌరవం వంటి అంశాలలో ప్రజల చైతన్యం పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గోభక్తులు, షాద్ నగర్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ప్రముఖులు పాల్గొన్నారు.

## గౌడ జర్నలిస్టులకు సన్మానం



**నర్సంపేట,ఆగస్టు 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నర్సంపేట పట్టణంలోని ఎస్సార్ కాలేజీ ఆవరణలో గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ (గోపా)ఆధ్వర్యంలో ఇటీవల ఎలక్ట్రానిక్ మీడియాలో ఏకగ్రీవంగా ఎన్నికైన గౌరవ అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షులు గొడిశాల సదానందం గౌడ్ ముఖ్య సలహాదారులు వడ్లకొండ రాజ గౌడ్ సహాయ కార్యదర్శి గోపగాని శోభన్ గౌడ్ లకు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గోప అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్,, గౌడ వెల్ఫేర్ అధ్యక్షులు గండు లింగయ్య గౌడ్,,,ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ గవర్నర్ Dr పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు విజయ్ కుమార్ గౌడ్,తెలంగాణ కల్లుగీత వృత్తిదారుల సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్, కొయ్యడు సనత్, గొడిశాల గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు



**నాగర్ కర్నూల్, ఆగస్టు (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉయ్యాలవాడ, ఎండబెట్ల, మరియు 17వ వార్డుల సమస్యల పరిష్కారానికి సంబంధించి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసినట్లు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంగా ఉన్నప్పటికీ అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా మారింది. మౌలిక వసతుల కొరత, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిధులు సమకూరుతున్న కాలనీల్లో కూడా మౌలిక వసతుల కల్పనలో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది” అని పేర్కొన్నారు. వినతిపత్రంలో పేర్కొన్న సమస్యలపై మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి సానుకూలంగా స్పందించారు. “నా పరిధిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తాను” అని హామీ ఇచ్చారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలు కమిషనర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోల్దాస్ రామ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఎస్సీ మోర్చా మాజీ ఉపాధ్యక్షుడు పస్తం బాబు, పట్టణ జనరల్ సెక్రటరీ వారధి శీను, సెక్రటరీ రాచూరి బాలరాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న పారిజాత నర్సింహారెడ్డి



**బాలాపూర్, ఆగస్టు 3 (నీలగిరి):**
బడంగ్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గౌడ సహకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి వార్షికోత్సవం, వనం మైసమ్మ తల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కళ్ళెం ఎల్లారెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కె శ్రీనివాస్, నరహరి గౌడ్, గండికోట యాదయ్య, ధనరాజ్ గౌడ్, కృష్ణ గౌడ్, సురేష్ గౌడ్, అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ బోనాల పోస్టర్ ఆవిష్కరణ



**మహేశ్వరం, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాల పోస్టర్‌ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ రెడ్డిగల్ల రత్నం, మున్సిపాలిటీ అధ్యక్షుడు జిల్లాల లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ సుమన్, బాట సురేష్, లింగం సురేష్, ఎరుకల నాగేష్ గౌడ్, బుచ్చిరెడ్డి, నరసింహ, గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జాగృతి నిరాహార దీక్ష పోస్టర్ ఆవిష్కరణ




**మహేశ్వరం, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్నాటి నరేష్ జాగృతి నిరాహార దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆగస్టు 4–6 తేదీల్లో ఇందిరా పార్క్‌లో జాగృతి అధ్యక్షురాలు కవిత చేపట్టనున్న 72 గంటల దీక్షకు బీసీ సమాజం పెద్ద ఎత్తున మద్దతు తెలపాలని నరేష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, శివ యాదవ్, దూస కంటి రవి, శ్రీకాంత్, రవి నాయక్, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి నగర్‌లో సీసీ కెమెరాలు ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి



**బడంగ్‌పేట్, ఆగస్టు 3 (నీలగిరి నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహేశ్వరం నియోజకవర్గంలోని సాయి నగర్ కాలనీలో 22 సీసీ కెమెరాలను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు కీలకమని, ప్రతి కాలనీలో ప్రజలు స్వయంగా ముందుకొచ్చి ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పలువురు నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపి శ్రీ కృష్ణ దేవరాయలను కలిసిన టిడిపి నాయకులు

**పెదకూరపాడు. ఆగస్టు 3 (నీలగిరి నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు గుంటూరు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కోమటికుంట్ల షేక్ జానీ బాషా, అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఖాసిం, క్రోసూరు పార్టీ ప్రెసిడెంట్ చిలక రవి మర్యాదపూర్వకంగా కలిశారు.

# దేవరకొండ సీఐకి ఆర్కే సేవా ఫౌండేషన్ సన్మానం



**దేవరకొండ, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దేవరకొండ సీఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకట్ రెడ్డిని ఆర్కే సేవా ఫౌండేషన్ తరఫున మర్యాదపూర్వకంగా ఆహ్వానించి సన్మానించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు పున్న రామకృష్ణ మాట్లాడుతూ, పట్టణంలో శాంతిభద్రతలు మెరుగుపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ శ్రీను, పొట్ట విజయ్ కుమార్, ఉమేర్, గుండాల వెంకట్ యాదవ్, రామావత్ రాజా, టీ ప్రతాప్, చరణ్, జగన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీశ్ రావు



**ఇబ్రహింపట్నం,ఆగస్టు 03(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కీ.శే.నాయిని అనంత రెడ్డి కుమార్తె సత్తు శారద ,డా.రామ్మోహన్ రెడ్డి కుమారుడు సత్తు కృష్ణ చైతన్య మరియు గణేశ్ రెడ్డి , బృంద గార్ల కూతురు డా.విశ్వజ గారల వివాహ వేడుకల్లోమంత్రివర్యులు తన్నీరు హరీశ్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట ఇబ్రహింపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ , సత్తు వెంకటరమణారెడ్డి తదితరులున్నారు.

# "బనావ్ బేటీ కో షేర్" కుంగ్ ఫుతో ఆడపిల్లలకు భద్రత



**హైదరాబాద్, ఆగస్టు 3(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా, భద్రత విషయంలో ఇంకా ఆందోళన కొనసాగుతోంది. ఈ పరిస్థితికి పరిష్కారం మార్షల్ ఆర్ట్స్. కుంగ్ ఫు, కరాటే వంటి యుద్ధ విద్యలు ఆడపిల్లలకు ఆత్మరక్షణయే కాక, ధైర్యం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను అందిస్తాయి. తల్లితండ్రులు బిడియాన్ని విడిచిపెట్టి తమ కుమార్తెలకు ఈ శిక్షణను అందించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మార్షల్ ఆర్ట్స్ తరగతులు ఏర్పాటు చేసి, భద్రతకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రతి తల్లితండ్రి ధైర్యంగా చెప్పాలి"బనావ్ బేటీ కో షేర్" అని.

# శ్రీ వినాయక మండపం నిర్మాణం కోసం భూమిపూజ



**ఇబ్రహింపట్నం,ఆగస్టు 03 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆదిభట్ల మున్సిపాలిటీ 3వ వార్డు చింతపల్లిగూడ గ్రామంలోని బొడ్రాయి వద్ద శ్రీ వినాయక మండపం నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన పూజ లో పాల్గొని కొబ్బరి కాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించిన దళిత చైతన్య వేదిక (డీసీవీ) రాష్ట్ర అధ్యక్షులు డా,ఉక్కుల అశోక్ మరియు జోగు శేఖర్,జోగు సంజీవ, జోగు గణేష్, జోగు నరసింహ, జోగు శ్రీకాంత్, జోగు ముత్యాలు, జోగు నవీన్ , జోగు కృష్ణ, జోగు అర్జున్, జోగు సుమన్, జోగు సురేష్, కాటేపాక అరవింద్, జోగు శివ, జోగు వినయ్, కొండ్రు శివకుమార్, జోగు ప్రేమ్ కుమార్,జోగు మహేందర్, జోగు సత్యనారాయణ , కొండ్రు లడ్డూ, జోగు కమలాకర్, కొండ్రు ప్రశాంత్,జోగు ప్రవీణ్, దేశపాక అఖిల్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భోనాల శోభాయాత్రలో ప్రముఖుల సందడి

## అమ్మవారి కటాక్షం ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్ష



**నిజాంపేట్, ఆగస్టు (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్‌లో భోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు రంగరాయ ప్రసాద్, గాజుల సుజాత, రవి కిరణ్, సయ్యద్ సలీం, ఆనంద్ రెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు అతిథులను శాలువాలతో సత్కరించారు.

# వైస్ ప్రిన్సిపాల్ రఘురాం కు శుభాకాంక్షలు...



**కూకట్పల్లి ఆగస్టు (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కు చెందిన ఇంజనీరింగ్ కాలేజ్ కి వైస్ ప్రిన్సిపాల్ గా నియమితులైన రఘురాం కు శుభాకాంక్షలు తెలిపిన ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిట్నీడి వెంకట రామారావు, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మధుసూదనా చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కందుల రామయ్య వర్ధంతి...

-కామ్రేడ్ కందుల రామయ్య సేవలు అజరామరం

-ఘనంగా నివాళులర్పించిన సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్.



**కమలానగర్,ఆగస్టు 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భూమి కొరకు భుక్తి కొరకు వెట్టి చాకిరీ విముక్తి కొరకు దొర భూస్వామ్య గడిలను భద్దలు కొట్టేందుకు నాటి నిజాం తాపేదారుల పింఛమ్ అణిచిన వీరుడు కామ్రేడ్ కందుల రామయ్య అని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ అన్నారు. ఎఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని కమలా నగర్ లో కందుల రామయ్య వర్ధంతి కార్యక్రమంలో పురుషోత్తం రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విప్లవాలా ఖిల్లా నల్లగొండ జిల్లా నకిరేకల్ ప్రాంత కాసరాగోడ్ గ్రామములో వేగుచుక్కయ్ వెలిసిన కందుల రామయ్య అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కందుల రామయ్య విరోచిత గాదలు కోకొల్లలు అని, ఆయన స్ఫూర్తితో వారి కుమారుడు కందుల లక్ష్మీనారాయన, కుమార్తె పుప్పాల విమల గార్లు వారి ఆశయాల బాటలో నడుస్తూ మనకు ఆదర్శం అయినారు అని కొనియాడారు. కుల సంఘాలుగా మనం చేయవలిసిన కార్యక్రమం వారి కుటుంభ సభ్యులు చేస్తున్నారనీ, మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆ మహనీయునికి శ్రద్ధాంజలి ఘటించాలి అని సర్దార్ పటం పురుషోత్తం రావు పటేల్ స్పష్టం చేశారు. అనంతరం కామ్రేడ్ కందుల రామయ్య కు లాల్ సలాం లాల్ సలాం, జోహార్ కందుల రామయ్య జోహార్ జోహార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ కందుల రామయ్య పటేల్ కుటుంబ సభ్యులతోపాటు మాజీ కార్పొరేటర్ పావని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొజ్జ రాఘవరెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాపు సంఘం నాయకులు మామిళ్ల శ్రీనివాస్, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, కర్ర వెంకటేశ్వర్లు, వేల్పుల శ్రీనివాస్, చిందం మహేందర్, పర్వత సతీష్ కుమార్, రమేష్ పటేల్, ఉప్పు వీరేశం పటేల్, పరకాల రాజన్న, తిప్పిరి రాజబాబు, ఉసుకమల్ల శ్రీనివాస్, గడ్డం శీను, పంతుల నరసింహ, రాఘవరెడ్డి, కందుల రామయ్య అభిమానులు సహచర ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# బీజేపీ జెండా ఎగరడం లక్ష్యంగా కార్యశాల




**మంచాల, ఆగస్టు 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో లోయపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యశాలలో బీజేపీ నాయకులు ప్రజల్లో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి కారింగు రాజు గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం కోల్పోయారని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక రోజుకో మాటతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ కూడా ఇదే విధంగా ప్రజలను మోసం చేసి ఆచూకీ లేకుండా పోయిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు స్థాయిలలో విజయం సాధించాలన్నది పార్టీ లక్ష్యమని తెలిపారు. అందరూ సమిష్టిగా కృషి చేసి గడపగడప తిరిగి ప్రజల మద్దతు పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మాదగోని సైదులు, చెరుకు శివ, బండి వెంకటేష్, బొడ్డుపెల్లి ప్రకాశ్, బీజేవైఎం అధ్యక్షుడు దోసపాటి రాణా ప్రతాప్, జిల్లా నాయకులు పొలగొని కొండలు, సీనియర్ నాయకులు కావాలి వెంకటయ్య, జానోజీ, మాదగోని అశోక్, కొండ గణేష్, ఎల్లంకి సుల్తాన్, మహేశ్వరం వెంకటా చారి, కొయ్యడ నర్సింహా, బొడ్డుపల్లి వెంకటేష్, బండి రాజు, కలగోని శేఖర్, బండి శ్రీశేలం, మోర శ్రీశేలం, కర్నాటి సురేష్, సుంకరి మహేష్, చెరుకు జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

**లక్ష్యం**
సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

**మిషన్**
- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

## కూచిపూడి నృత్యంలో తెలంగాణ ప్రతిభకు గుర్తింపు

### -గురువు ప్రణవి బృందానికి ఘన సన్మానం




**కూకట్‌పల్లి, ఆగస్టు 3(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేరళలో జరిగిన అఖిల భారత కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్రీ మానస స్కూల్ ఆఫ్ డాన్స్ గురువు కుమారి ప్రణవి బృందం బహుమతులు గెలుచుకొని తెలంగాణకు పేరు తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కూకట్‌పల్లి అయ్యప్ప స్వామి దేవస్థానంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఆలయ ఇంచార్జ్ సుదర్శన్ రావు ముఖ్య అతిథులుగా హాజరై, ప్రణవి బృందాన్ని అభినందించారు. నైపుణ్యం, అంకితభావానికి తగిన గుర్తింపు లభించిందని ప్రశంసించారు.

## ప్రముఖ సంఘ సేవకులు కాసెట్టి కుమార్ కు దేశభక్తి జన్ అవార్డు ప్రధానం...



**నాంపల్లి, ఆగస్టు 3(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రముఖ సంఘ సేవకులు కౌ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాసెట్టి కుమార్ కు దేశభక్తి జన్ అవార్డు పురస్కారం లభించింది. సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రవీంద్ర భారతిలో అట్టహాసంగా అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పీసీసీ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు మాజీ స్పీకర్ మధుసూదన చారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారూ. సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ సలహాలు ఉప్పు సత్యనారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ప్రెసిడెంట్ మీనగా గోపి బోయ సిఈఓ పరమేశ్వరి ఆధ్వర్యంలో సమావేశం అంగరంగ వైభవంగా జరిగింది ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు కౌ ఫౌండేషన్ చైర్మన్ కాసెట్టి కుమార్ పటేల్ కు దేశభక్తి జన్ అవార్డును ముఖ్య అతిధుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కాసెట్టి కుమార్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి దేశభక్తి జెన్ అవార్డును అందజేసిన సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎలిగేడు లో బిజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**ఎలిగేడు, ఆగస్ట్ 3(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పెద్దపల్లి జిల్లా కేంద్రానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు ఈనెల 5న మొట్టమొదటిసారిగా విచ్చేయనున్న నేపథ్యంలో, ఎలిగేడు మండల కేంద్రంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎలిగేడు మండల ప్రబారి జ్యోతిబసు హాజరయ్యారు. కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు గాదె రంజిత్ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, "రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికై మొదటిసారి మన జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా, మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు గుజ్జుల మల్లారెడ్డి, గోపు సురేందర్ రెడ్డి, రాయపాక మనోహర్, అడ్డగుంట తిరుపతి, కోడూరి శ్రీనివాస్, మల్లారపు అంజయ్య, అమరగుండ గంగయ్య, లెంక మల్లారెడ్డి, చౌదరి తిరుపతి, ఎడ్ల సతీష్, ఆసంపల్లి రవి, రాహుల్ భోగె కిరణ్, అమరగొండ శ్రీనివాస్, కోటగిరి రాజేందర్, గడ్డం సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం



**దేవరకొండ, ఆగస్టు 3(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో ఆదివారం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం నిర్వహించారు. అధ్యక్షుడు ఎన్ వి టి,ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, అధ్యక్షులు కొంగ్ర శ్రీశైలం యాదవ్, సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్ వి టి మాట్లాడుతూ సృష్టిలో అన్నిటికన్నా ఆత్మీయ బంధం స్నేహమేనని, అన్ని రకాల బాధలు ఆనందాలు కొందరితోనే పంచుకోగలము. కానీ అన్ని రకాల బాధలు సంతోషాలు స్నేహితునితో పంచుకోగలమని, ఎప్పుడు ఒక నీడలా వెన్నంటి ఉండేది ఒక స్నేహితుడే అని, కుల మత భేదాలు లేనిది స్నేహమేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, రాపోలు నిరంజన్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి భాస్కర్, విజయవాడ జగదీశ్వరాచారి, ఖాజా, డాన్స్ మాస్టర్ ఏడుకొండలు, జమీర్ ,పి రమేష్, అజయ్ ,వేణు ,రాజు మహేష్, చిన్న, మెటిల్డా స్కూల్ విద్యార్థులు, డాన్స్ విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి.



**ఎలిగేడు, ఆగస్టు 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామానికి చెందిన తీగల నరేష్(32) అనే వ్యక్తి గడ్డి మందు సేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు ఎలిగేడు ఎస్సై టీ సత్యనారాయణ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం మృతుడు గత కొంతకాలంగా మద్యానికి బానిసై ఈనెల 2న నరేష్ భార్య మమత రోజు త్రాగితే ఎలా అని మందలించగా మనస్థాపానికి గురై మధ్యాహ్నం 12 గంటలకు గడ్డి మందు తాగానని చెప్పడంతో వెంటనే చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం ప్రతిమ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మరణించినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు మృతునికి భార్య మమతతో పాటు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.




తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ లో పాల్గొన్న ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అచ్చంపేట, ఆగస్టు 3(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అచ్చంపేట నియోజకవర్గం,లింగాల పట్టణ కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో ఆదివారం నాడు 2008 - 09 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ,అందరికీ హ్యాపీ ఫ్రెండ్షిప్ డే అని,ఫ్రెండ్షిప్ డే దినోత్సవం పురస్కరించుకొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చాలా చక్కగా ఉందన్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమయం అంటే, ఒక విద్యాసంస్థలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒక చోట చేరి, తమ జ్ఞాపకాల నెమరువేసుకుంటూ, స్నేహితులను ఉపాధ్యాయులను కలుసుకుని తమ అనుభవాలను పంచుకోవడం గొప్ప విషయం అన్నారు. 17 ఏళ్ల తర్వాత కూడా అందరూ స్నేహితులు ఒకరిని ఒకరు గుర్తుంచుకొని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుంది అన్నారు. ముఖ్యంగా ఈ ఆత్మీయ సమ్మేళనం చేసుకోవడం చాలా ఉపయోగముందని, మన తోటి చదువుకున్న విద్యార్థులు ఇప్పుడు ఏ స్థితిలో ఉన్నారో, వారు ఎలా బతుకుతున్నారో, వాళ్ళ జీవన విధానం ఏమిటి ,వారి పిల్లల భవిష్యత్తు ఏమిటి, అనేది క్లుప్తంగా ప్రతి ఒక్కరికి ఈ పరిచయం వేదికపై అర్థమవుతుందని, ఇలాంటి సమస్యలను ఒకరికొకరు పంచుకోవడం ఎవరికైనా ఆపద కలిగితే మేమంతా ఉన్నామని ఒక సందేశం పంపడమే దీని ఉద్దేశమని, అదే విధంగా విద్యార్థులకు కావాల్సింది మంచి ప్రేమ ఆప్యాయత అనురాగం ఏ స్థాయిలో ఉన్న అందరూ కలిసి చదువుకునే రోజులలో కలిగిన జ్ఞాపకాలను స్మరించుకోవడం అనేది ఒక గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల పూర్వ సిబ్బంది మరియు మండల పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం రాజిలేని పోరాటాలు నిర్వహించాలి

**ఘనంగా ఎలిగేడు గ్రామ పంచాయతీ 4వ మహాసభ**



**ఎలిగేడు, ఆగస్టు 3(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎలిగేడు శివాలయం వద్ద తెలంగాణా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ CITU 4వ మహాసభ ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ మధ్య కాలంలో మరణించిన గ్రామ పంచాయతీ కార్మికులకు సంతాపం తెలియజేశారు.. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ... ఎలిగేడు గ్రామ పంచాయతీ కార్మికులు స్థానికంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించుకున్నారని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించారని అన్నారు. ఇదే పోరాట స్ఫూర్తితో రానున్న కాలంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై రాజి లేని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.
అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తీట్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా ఇరుగురాల S సరీన్,కోశాధికారి కవ్వంపల్లి దేవేందర్,ఉపాధ్యక్షులు రాయపాక లక్మన్,ఇరుగురాల నర్సయ్య,అసంపల్లి చంద్రయ్యా,సత్తు రమేష్,కమిటీ సభ్యులు గొల్లి మల్లేష్,కవ్వంపల్లి నర్సయ్య,కొంగ్ర నర్సయ్య,దుబాసి సుజాత,సబ్బు లచ్చయ్య,అంబిగాల మల్లయ్య,రవీందర్,చెవుల రమేష్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో మంత్రులకు ఘన స్వాగతం

### హెలికాప్టర్‌లో వచ్చిన మంత్రులకు అధికారుల, ప్రజాప్రతినిధుల ఆత్మీయ ఆహ్వానం





**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి జిల్లాలో పర్యటన ముగించుకుని కరీంనగర్ జిల్లాకు హెలికాప్టర్ ద్వారా వచ్చిన రాష్ట్ర మంత్రులకు జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కరీంనగర్ ఎల్ఎండీ పరిధిలోని క్రీడా పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ రవాణా సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్‌లకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, ఆర్డిఓ మహేశ్వర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు ప్రత్యేక వాహనాల్లో శంకరపట్నం మండలంలోని ములంగూర్ గ్రామానికి చేరుకుని, రేషన్ కార్డుల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ప్రజలతో మమేకమై సంక్షేమ పథకాల అమలుపై అవగాహన కల్పించారు.

# మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

### కళాశాల ప్రిన్సిపాల్: ఏ అపర్ణ




**తిప్పర్తి, ఆగస్టు 3(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తిప్పర్తి మండల కేంద్రం లో గల మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో 6వ తరగతి కుండి 10వ తరగతి వరకు అదేవిధంగా ఇంటర్మీ డియట్ లో మిగిలిన సీట్ల కోసం స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ఎ.అపర్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. స్పాట్ అడ్మిషన్లు ఆగస్టు 2 తేదీ నుండి 5వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని సీటు కావలసిన విద్యార్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లు, టీసి, స్టడీ సర్టిఫికెట్స్ తో హాజరు కాగలరని తెలియజేశారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి, ఆగస్టు 03 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడానికి వచ్చిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శనివారం రాత్రి సోమశిలలో బసచేశారు. ఆదివారం ఉదయం వారు సోమశిలలోని ప్రాచీన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జలాభిషేకం, పాలాభిషేకం, బిల్వాభిషేకాలు నిర్వహించారు. తరువాత సోమశిల కూడలిలో స్థానిక ప్రజలతో కలసి చాయ్ తాగుతూ మమేకమయ్యారు. ప్రజలతో అనుసంధానం సాదిస్తూ వారితో సాన్నిహితంగా ముచ్చటించారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి.



**వనపర్తి, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని వనపర్తి జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు భరత్ , జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్ సాగర్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులు సమావేశమై మాట్లాడుతూ తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి కార్పొరేషన్ వ్యవస్థను తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా పలు శాఖల్లో రెన్యువల్ చేయని ఉద్యోగులను వెంటనే రెన్యువల్ చేస్తూ జీవోలు జారీ చేయాలన్నారు. చాలీచాలని జీతాలతో జీవితాన్ని గడుపుతున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందజేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అవుట్సోర్సింగ్ జేఏసీ జిల్లా అధ్యక్షులు భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వినోద్, జిల్లా ఉపాధ్యక్షులు రఘు, మహేందర్, శ్రీహరి, ధర్మ , నరసింహ, లక్ష్మి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో అథ్లెటిక్స్ జోష్


### తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు



**హనుమకొండ, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ తెలంగాణ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ అండర్-20 పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని పరుగు పందెం, లాంగ్ జంప్, హై జంప్ పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. 5000 మీటర్ల పరుగు పందెంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజయం సాధించిన బాలబాలికలకు ఎమ్మెల్యేలు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, వరంగల్‌ను క్రీడా రంగానికి హబ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. జిల్లాలో క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటు కోసం సీఎం వెంటనే స్పందించారని, ఈ సంవత్సరం నుంచే క్రీడా తరగతులు ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. క్రీడా అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తూ, విద్యా, వైద్యం, వ్యవసాయంతో పాటు క్రీడలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ స్టేడియం ఏర్పాటు జరగడం చారిత్రక ఘట్టమని అభివర్ణించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి గుగులోతు అశోక్ కుమార్, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పగిడాల వెంకటేశ్వర్ రెడ్డి, బిర్లా ఓపెన్ మైండ్స్ డైరెక్టర్ నిషాంత్, కోచ్‌లు శ్రీమన్నారాయణ, నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఐలి చంద్రమోహన్, మంచిర్యాల సెక్రటరీ మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# రంగాపూర్‌లో బూత్ కమిటీలు ఏర్పాటు

### ఇంటింటి బీజేపీ ప్రచారంలో పాల్గొన్న పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్



**వంగూరు, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వంగూరు మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన "ఇంటింటి బీజేపీ" కార్యక్రమం జూలై 26, 27 తేదీల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించారు. బూత్ స్థాయిలో పార్టీ బలాన్ని సమీక్షిస్తూ, 2029 సాధన దిశగా ఓటర్లను చైతన్యం చేయాలనే లక్ష్యంతో ఈ ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటా బీజేపీ శంఖం మోగాలన్న సంకల్పంతో పార్టీ బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామస్థులలో రాజకీయ చైతన్యం పెంచేందుకు, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ కుందేళ్ల సైదులు, వంగూరు మండల బీజేపీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, సైదులు, భీమయ్య, హరికృష్ణ, లక్ష్మయ్య, మల్లేష్ గౌడ్, రాఘవేందర్, నరేందర్, చారి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ కాలనీలో ఎమ్మెల్యే నాయిని పర్యటన

### ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు హామీ



**వరంగల్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** 9వ డివిజన్ కాకతీయ కాలనీలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శనివారం పర్యటించారు. సిక్కు సమాజంతో కలిసి గురుద్వార్ ఆలయాన్ని సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ పరిస్థితిని సమీక్షించి అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం హరిసింగ్ స్వగృహంలో తేనేటివిందు స్వీకరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు హామీలు నెరవేర్చాలి

### జుక్కల్ నియోజకవర్గంలో ఆటో యూనియన్ల జేఏసీ సమావేశం




**కామారెడ్డి, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జుక్కల్ నియోజకవర్గం బిచ్కొంద మండల కేంద్రంలో ఆటో యూనియన్ల జేఏసీ సమావేశం జరిగింది. డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, ఉప ప్రధాన కార్యదర్శి బుగుడాల సాయిలు, జిల్లా అధ్యక్షుడు ఉమర్ ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహాలక్ష్మి ఆర్టీసీ ఫ్రీ స్కీమ్ వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా, ఒకరికి ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ 2023 మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. సమావేశంలో మారుతి, షబ్బీర్ మియా, బాలు కిషన్, అంజు, హనుమంతరావు, ముజీబ్, సంతోష్, యూసుఫ్, రాజు, ఫాతిహామద్, సాదిక్, మౌలానా, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**ఇందిరమ్మ పథకంపై ఎమ్మెల్యే కవ్వంపల్లి స్పష్టమైన దృష్టి**



**అలుగునూరు, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం అలుగునూరులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల భూమిపూజలో పాల్గొన్నారు. శ్రావణ మాసం శుభప్రదమైందని, లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు ప్రారంభించి గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయక నిరాశ మిగిలిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వారి సొంతింటి కలను సాకారం చేస్తోందని అన్నారు.

# కరీంనగర్ అర్బన్ బ్యాంక్ సర్వసభ సమావేశం

**-గత పాలకవర్గ సభ్యుల తొలగింపుకు సభ ఆమోదం**



**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ సర్వసభ సమావేశం రెవెన్యూ గార్డెన్స్‌లో ఘనంగా జరిగింది. గడ్డం విలాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బ్యాంక్ సీఈఓ శ్రీనివాస్ ఆస్తులు, అప్పుల వివరాలు వెల్లడించారు. అనంతరం 2007 -2017 మధ్య కాలంలో పనిచేసిన పాత పాలకవర్గ సభ్యులను సభ్యత్వం నుండి శాశ్వతంగా తొలగించే తీర్మానాన్ని సభ ఆమోదించింది. అలాగే, బ్రాంచ్ పరిధిని పాత బైలా ప్రకారం 10 కిలోమీటర్లుగా నిర్ణయిస్తూ మరో తీర్మానం ఆమోదించబడింది. సమావేశంలో మడుపు మోహన్, ముక్క భాస్కర్, సందీప్, విద్యాసాగర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం





**పెద్దపల్లి, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం మండలంలో ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్ కుమార్, ప్రోటోకాల్ సభ్యులు హరికర వేణుగోపాల్ రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. వారితో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కూడా పాల్గొని మహిళా శక్తి సంబరాల్లో చెక్కుల పంపిణీ చేశారు.

# 3.17 కోట్ల మందికి సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ

**బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటాం -మంత్రి ఉత్తమ్**



**రామడుగు, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రామడుగు మండలంలో నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 3.17 కోట్ల మందికి నెలకు 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ భూసేకరణ నిధులు ఆగస్టులో మంజూరు చేస్తామని, బనకచర్ల ప్రాజెక్టును అన్ని దశలలో అడ్డుకుంటామని స్పష్టం చేశారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో 12,133 మందికి అదనంగా రేషన్ అందిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 8.64 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ పామెలా సత్పతి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శిగా ఎస్.ఎండి ఫయాజ్


**కల్వకుర్తిలో జరిగిన మూడో మహాసభలో ఎన్నిక**



**కల్వకుర్తి, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శిగా ఎస్.ఎండి ఫయాజ్ ఎన్నికయ్యారు. కల్వకుర్తి పట్టణంలో జరిగిన సిపిఐ మూడో మహాసభ ముగింపు రోజున జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు ఎం.బాల నరసింహాల సమక్షంలో ఫయాజ్‌ను రెండో జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నారు. 1994 నుంచి విద్యార్థి, యువజన రంగాల్లో పనిచేస్తూ రాష్ట్ర సమితి సభ్యుడిగా కొనసాగుతున్న ఫయాజ్, కొల్లాపూర్ ప్రాంతానికి చెందినవారు. ఈ మహాసభలో 29 మంది కౌన్సిల్ సభ్యులు, 11 మంది కార్యవర్గ సభ్యులతో జిల్లా సమితి ఎన్నిక జరిగింది. కార్యక్రమంలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# 'ఘర్ ఘర్ బీజేపీ' కార్యక్రమం విజయవంతం చేయాలి

**-గ్రామీణ వికాసానికి బీజేపీనే మార్గం**
**- గంగాడి కృష్ణారెడ్డి**



**హుజురాబాద్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ జిల్లాలో బీజేపీ రాష్ట్ర పిలుపు మేరకు 'ఘర్ ఘర్ బీజేపీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. వీణవంక మండలంలోని బెత్‌గల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రధాని మోదీ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. ప్రతి బూత్ కమిటీ అధ్యక్షుడు కనీసం 100 ఇండ్లను సందర్శించి మోదీ సందేశాన్ని ప్రజలకు చేరవేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కల్పించాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, ముస్లింలను కలిపి బీసీలకు ద్రోహం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు నరసింహారాజు, సంపత్ రావు, సమ్మిరెడ్డి, గణపతి, ఆదిరెడ్డి, రాజు, భాస్కర్, రవీందర్, వెంకన్న, మల్లారెడ్డి, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కపుల్స్ క్లబ్‌లో ఫ్రెండ్‌షిప్ సంబరాలు



**కరీంనగర్, ఆగస్టు 3(నీలగిరి ఎక్స్ ప్రెస్):** వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. అధ్యక్షుడు జిల్లా జగదీష్ నేతృత్వంలో వాసవి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రముఖులు కన్నా కృష్ణ, చిదుర సురేష్, చిట్టుమల్ల శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# కొత్తపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**-276 మందికి పరీక్షలు**
**- 46 మందికి ఆపరేషన్ అవసరం**




**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో, రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో కొత్తపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 276 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 46 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీరికి ఆపరేషన్‌లు రేకుర్తి ఆసుపత్రిలో ఈ నెల 7న నిర్వహించనున్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నరహరి లక్ష్మారెడ్డి, కార్యదర్శి బండ కిషన్ రెడ్డి, మాజీ చైర్మన్ రుద్రరాజు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటింటి భగవాన్ నామ జపంతో చాతుర్మాస దీక్ష

**-విష్ణుసేవానందగిరి స్వామివారి సంకల్పంతో భక్తి కార్యక్రమం**



**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అలకాపురి కాలనీలో చాతుర్మాస దీక్షలో భాగంగా పూజ్యపాదులు శ్రీ విష్ణుసేవానందగిరి స్వామివారి ఆధ్వర్యంలో ఇంటింటి భగవాన్ నామ జప కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. చిట్టిమల్ల దామోదర్ విజయలక్ష్మి గృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీమద్భగవద్గీత పారాయణం, నామజపం, స్వామివారి ప్రవచనం నిర్వహించబడింది. స్వామివారు పాల్గొన్న భక్తులకు భగవంతుని కృప కలగాలని, సుఖసంతోషాలతో భగవంతుని స్మరణలో నిమగ్నమై ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గీతభక్తసమాజం అధ్యక్షుడు బండ సత్తయ్య, గణేష్ నగర్ భక్తబృందం సభ్యులు పాల్గొన్నారు.

# గంగిపల్లిలో 'ఇంటింటి బీజేపీ' కార్యక్రమం

**-గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం**
**- సునీల్ రావు**



**మానకొండూర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గంగిపల్లి గ్రామంలో బీజేపీ మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల అధ్యక్షుడు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని పేర్కొన్నారు. అనంతరం పోలింగ్ బూత్ కమిటీలను పరిశీలించి, రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, అంబటి తిరుపతి రాజు, బీజేవైఎం నేతలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓమేశ్ కుటుంబానికి రూ.10 లక్షల చెక్కు



**వెల్దండ, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గుండాల గ్రామంలో శివరాత్రి రోజున కోనేరు ప్రమాదంలో మృతి చెందిన పెరుమాళ్ళ ఓమేశ్ కుటుంబానికి సీఎం సహాయనిధి నుంచి రూ.10 లక్షల చెక్కును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అందజేశారు. చెక్కును ఓమేశ్ తండ్రి రాములు, తల్లి లక్ష్మికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కార్తీక్ కుమార్, దేవాలయ కమిటీ చైర్మన్ మల్లేపల్లి సందీప్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్ చట్టానికి వ్యతిరేకంగా మానవ హారం




**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నూతన పెన్షన్ చట్టాన్ని రద్దు చేయాలంటూ కేంద్ర పెన్షనర్లు మానవ హారం నిర్వహించారు. ఆల్ ఇండియా పోస్టల్ & ఆర్ఎంఎస్ పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కరీంనగర్ టవర్ సర్కిల్ వద్ద ఆదివారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరిగింది. కరోనా సమయంలో నిలిపివేసిన డీపీ బత్యం, 36 నెలల విడుతలు విడుదల చేయాలని, రాష్ట్ర పెన్షనర్లతో సమానంగా కేంద్ర పెన్షనర్లకు వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కరీంనగర్‌లో కేంద్ర ఆరోగ్య పథకం ద్వారా వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని, రైల్వే టికెట్ రాయితీ పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల రామేశం, మంచికట్ల లక్ష్మిపతి, కొండపాక చంద్రమోహన్ రావు, యస్వడా చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న మహిళను కాపాడిన హెూంగార్డు



**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కుటుంబ సమస్యలతో ఆత్మహత్యాయత్నం చేసిన యువతిని హెూంగార్డు రక్షించారు. గన్నేరువరం మండలం చిమలకుంటపల్లికి చెందిన ఫౌజియా (25), కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ వద్ద ఆత్మహత్యకు ప్రయత్నించగా, లేక్ ఔట్ పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న హెూంగార్డు ఎం.ఎ. హఫీజ్ బేగ్ అప్రమత్తమై ఆమెను సముదాయించి, సురక్షితంగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తదుపరి ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి, కౌన్సిలింగ్ ద్వారా భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్తలు సూచించారు. హెూంగార్డు ధైర్యసాహసాన్ని ఉన్నతాధికారులు ప్రశంసించారు.

# ముస్తాబాద్‌లో బీజేపీ మహా సంపర్క్ అభియాన్



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి అధ్యక్షతన, జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, ఎదునూరి గోపి కృష్ణ, కరెడ్ల మల్లారెడ్డి, మల్లారపు సంతోష్ రెడ్డి, మెరుగు అంజాగౌడ్ తదితర నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిత్యాన్నదానానికి 50 వేల విరాళం




**(నెల్లూరు జిల్లా, రాపూరు) ఆగస్టు 03**
జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం నందు, శాశ్వత నిత్యాన్నదానానికి ఆదివారం నెల్లూరు జిల్లా, రాపూరు పట్టణం, సిద్దలయ్య వీధి, చిల్లర దుకాణం యజమాని విజనగిరి గురవయ్య, ఆదిలక్ష్మమ్మ దంపతులు 50 వేల రూపాయల విరాళంను నగదు రూపంలో దేవస్థానం సిబ్బందికి అందచేశారు. అనంతరం దాతలు శ్రీవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి, వేదమంత్రాలతో ఆశీర్వదించారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల**







**ఎల్బీనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. నాగార్జునసాగర్ రింగ్ రోడ్, ఎల్బీ నగర్లో అద్వయ హాస్పిటల్స్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి పాల్గొన్న ఆయన, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఆధునిక వైద్య సౌకర్యాలు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాంరెడ్డి, కార్పొరేటర్లు దర్పల్లి రాజశేఖర్, వెంకటేశ్వర్ రెడ్డి, హాస్పిటల్ యాజమాన్యం డా. ప్రియతం రెడ్డి, డా. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర టూర్స్ అండ్ ట్రావెల్స్ ను ప్రారంభించిన ఉప్పల



**ఎల్బీనగర్,ఆగస్టు 03 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మార్గదర్శి కాలనీ కొత్త పేట లో మెడిషెట్టి సదానంద్ గుప్త ,నరేష్ గుప్త నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వేంకటేశ్వర టూర్స్ అండ్ ట్రావెల్స్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త .ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. టూర్స్ అండ్ ట్రావెల్స్ ద్వారా మంచి లాభాలను పొందాలని ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.శ్రీ వేంకటేశ్వర టూర్స్ అండ్ ట్రావెల్స్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ గిరిజనుల హక్కుల కోసం పోరాడిన నేత సున్నం రాజయ్య

**-నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసిన మహనీయుడు**
**-మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఐదో వర్ధంతిలో వ్యకాస, రైతు సంఘం నేతలు**



**హైదరాబాద్ ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఆదివాసీ, గిరిజనుల హక్కుల కోసం జీవితాంతం పోరాడటంతో పాటు నమ్మిన సిద్ధాంతం కడదాకా నిలిచిన మహనీయుడు భద్రాచలం మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్‌నాయక్ కొనియాడారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్ అధ్యక్షతన మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య ఐదో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గిరిజనులు సాగు చేసుకుంటున్న అటవీ భూములకు హక్కు పత్రాలు కావాలని ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలనీ, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని అటు బయటా, అటు శాసనసభలో రాజయ్య పోరాటం చేశారని గుర్తుచేశారు. ప్రజా ఉద్యమాలు ఎక్కడ జరిగితే అక్కడ రాజయ్య ఉండేవారని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారనీ, పున్నయ్య కమిషన్ సాధనతో పాటు అంటరానితనం మీద రాష్ట్రవ్యాప్త పర్యటన చేసేటట్లుగా ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చారని గుర్తుచేశారు. అసైన్‌మెంట్ భూముల పరిరక్షణ కోసం కోనేరు రంగారావు కమిటీని ప్రకటించడంలో రాజయ్యది కీలకపాత్ర అని కొనియాడారు. కార్యక్రమంలో వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.పద్మ, ఏ.నరసింహులు, లంక రాఘవులు , ఆలిండియా కౌన్సిల్ సభ్యులు సరోజ, రాష్ట్ర నాయకులు కడియాల మోహన్, నరసింహ, బంధం శ్రీను, నాగేశ్వరరావు, స్వరాజ్యం, తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలి




**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉద్యోగ, ఉపాధి అవకాశాల లేక యువత నిరాశలో ఉన్నారని, వారికి ఉపాధి కల్పించేందుకు పాలకులు చర్యలు తీసుకోవాలని ఏ.ఐ.వై.ఎఫ్. రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రామండ్లపెల్లి యుగేందర్ డిమాండ్ చేశారు. చిగురుమామిడి మండల మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, యువతను సన్మార్గంలో నడిపిస్తూ, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం వంటి పథకాలను అమలు చేసి నిరుద్యోగులకు ఊరట కలిగించాలని కోరారు. ఈ మహాసభలో పైడిపల్లి శశి, చెంచల రవి, మహేష్, శ్యామ్, అజయ్, హరీష్, నవీన్, వెంకట్, కార్తీక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవం



**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వైశ్య భవనంలో ఆర్య వైశ్య అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అధ్యక్షుడు కొమురవెల్లి వెంకటేశం నేతృత్వంలో సభ్యులు ఫ్రెండ్‌షిప్ బాండ్లు కట్టుకొని, స్వీట్స్ తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఐత ఈశ్వర్ ప్రసాద్, కట్కూరి సుధాకర్, కొత్త ప్రకాశ్, తొడుపునురి దశరథం, వి. రవీందర్, శ్రీనివాస్ గాంధీ, పబ్బ అరుణ, ఎల్. చంద్రశేఖర్, బండ శివ, కె. అజయ్ చక్రవర్తి, యం. కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కీర్తి రత్న పురస్కారం, ఐకాన్ గోల్డెన్ టాలెంట్ అవార్డు అందుకున్న మానువాడ శంకర్



**కరీంనగర్, ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రస్థాయి స్వచ్ఛంద సంస్థ మెగా హెల్పింగ్ ఫౌండేషన్, హైదరాబాద్ వారు నిర్వహించిన పురస్కార ప్రదానోత్సవంలో మానువాడ శంకర్ గారు రెండు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు. కీర్తి రత్న పురస్కారం మరియు ఐకాన్ గోల్డెన్ టాలెంట్ అవార్డులను ఆయనకు సామాజిక సేవా రంగంలో, అలాగే ఉపాధ్యాయునిగా విద్యార్థులకు అందించిన సేవలకు గుర్తింపుగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని బిర్లా సైన్స్ మ్యూజియంలోని భాస్కర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడింది. ప్రముఖ సినీ నటుడు సూర్య ప్రసాద్, హెల్పింగ్ హాండ్స్ ఎండి శిరీష రెడ్డి, భాగ్యారెడ్డి తదితరులు ఈ అవార్డులను అందజేశారు. అవార్డు అందుకున్న సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన మాజీ అధ్యక్షులు అయిన ననువాల గిరిధర్ రావు, శాతవాహన కాలనీ అధ్యక్షులు చిలుపూరి రాములు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ. విఠల్, లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, సాహితీ మిత్రులు శంకర్ ని హృదయపూర్వకంగా అభినందించారు.

# వివాహ వేడుకలు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కురవి ఆగస్టు 3 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కురవి మండలంలోని బాలు తండా- హరిదాస్ తండాలో గుగులోత్ సామా నాయక్-అమ్మి దంపతుల కనిష్ట పుత్రుడు సేనా ధిపతి - అఖిల వివాహ మహెూత్సవం ఆహ్వానం మేరకు ఆదివారం మహబూబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్ హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ని అనిల్, బాలాజీ, లాల్ సింగ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.